“నా ఉమ్మత్ యొక్క చివరి కాలములో (ఉమ్మత్’లోని) కొందరు మీరు గానీ, మీ తాతముత్తాతలు గానీ ఎన్నడూ వినని హదీథులను మీకు చెబుతారు. కనుక మీరు జాగ్రత్తగా ఉండండి, మరియు వారి పట్ల జాగ్రత్త వహించండి

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా
పలికినారని ఉల్లేఖిస్తున్నారు: “నా ఉమ్మత్ యొక్క చివరి కాలములో (ఉమ్మత్’లోని)
కొందరు మీరు గానీ, మీ తాతముత్తాతలు గానీ ఎన్నడూ వినని హదీథులను మీకు చెబుతారు. కనుక మీరు జాగ్రత్తగా ఉండండి, మరియు వారి పట్ల జాగ్రత్త వహించండి." [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: తన ఉమ్మత్ యొక్క చివరి కాలములో (తన ఉమ్మత్’లోనే) కొందరు పుట్టుకొస్తారు. వారు అసత్యాలను సృష్ఠిస్తారు, మరియు అంతకు ముందు ఎవరూ చెప్పని విషయాలు చెబుతారు. వారు తప్పుడు హదీథులను, లేక కల్పించిన హదీథులను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క హదీసులుగా చెబుతారు. కనుక ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అటువంటి వారినుండి దూరంగా ఉండమని, వారితో కూర్చో రాదని, వారి హదీథులను (సంభాషణలను, ఉపన్యాసాలను) వినరాదని ఆదేశిస్తున్నారు. లేకపోతే ఆ కల్పిత హదీసులు బయటకు తీయలేనంతగా ప్రజల మనసులలో నాటుకుని పోతాయి.

https://sunnah.global/hadeeth/te/show/65076